అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 226 | 25-09-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## బీహార్ ఎన్నికలతో

# మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే





బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుం టున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అం శంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చిం చేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు.



వార్త 2లో



వార్త 2లో

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

## బిజెపి క్రమంగా

# బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

వివరాలు 2లో..



తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తు న్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవి ష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు.



# గ్రూప్-1 విజేతలకు ఊరట


- పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా

2 లో..

## మున్నేరుకి రిటైనింగ్

# వాల్ నిర్మాణం

- రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



2



# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

6 లో..

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయి స్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి.

## గిగ్ వర్కర్లకు ద్రోహం

# చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

6 లో..

గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధి కారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.



# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

### అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
### నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
### ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## గ్రూప్-1 విజేతలకు ఊరట

### పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
### సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
### అక్టోబర్ 16కు విచారణ వాయిదా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

### రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
### ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



ఖమ్మం అక్షరకలం ప్రతినిధి

ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉదృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.



## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### ఉత్తమ్, రేవంత్ మాటలకు పొలికేది
### చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
### ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

## బిజెపి క్రమంగా బలపడుతోంది

### అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
### జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.



## రాజేంద్రనగర్‌లో వ్యక్తి దారుణహత్య

హైదరాబాద్,

రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని మృతదేహం రక్తం మడుగులో పడి ఉంది. అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాల సేకరిస్తున్నారు. వరుస హత్యలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. గత వారం మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. మంగళవారం మైలార్ దేవుపల్లిలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ తీసుకున్న విషయం విదితమే.

## అమరావతిపై వైకాపా కుట్రలు

### మూడు రాజధానుల పేరిట ముక్కలు
### వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా
### త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు
### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి

అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద



కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

### మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం
### సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ

అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.



# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

### మత్స్యకారులు, అధికారులు, నేతలతో కమిటీ
### అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా
### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి



ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు- చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు- ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు-న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు- జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ- దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ- సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

## రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

### రహదారులను దిగ్బంధనం చేసిన మత్స్యకారులు కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

కాకినాడ,




సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనసాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనసాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనసాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

## అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

### ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం
### వేకువజాము నుంచే ఇంద్రకీలాద్రికి పోటెత్తన భక్తజనం

విజయవాడ,

విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు. దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు- తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు- ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు- చేసింది. అదీకాక.. విజయవాడలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం విద్యుత్, నీటి పారుదల, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కమిషనర్ సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి దర్శనాల కోసం రద్దీ కొనసాగింది. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక ప్రసాద విక్రయాలు, టికెట్ల అమ్మకాలతో రెండో రోజు సాయంత్రం 5 గంటలకే ఆలయానికి రూ.25.48 లక్షల ఆదాయం సమకూరినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. రూ.300 టికెట్లపై రూ.8.99 లక్షలు, రూ.100 టికెట్లపై రూ.3.16 లక్షలు, లడ్డూ ప్రసాద విక్రయాలపై రూ.11.53 లక్షల ఆదాయం వచ్చినట్లు-గా ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. ఇంకోవైపు నగరంలో విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ ఉత్సవ్‌కు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులు మోహరించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్–1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్–ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు–, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చుకోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు– కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# జిఎస్టీ అమలను పర్యవేక్షిస్తున్నాం

## అమలు చేయని వారి వివరాలు ఆరా

**న్యూఢిల్లీ,**

జీఎస్‌టీ– సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ–కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు– వెల్లడించాయి. ధరల మార్పును పర్యవేక్షిస్తున్నట్లు వెల్డించింది. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుందని పేర్కొన్నాయి. జీఎస్టీ 2.0 సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాంతో కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13శాతం తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే దాదాపు రూ.70,000 వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7–12శాతంతగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18శాతం పన్నును తొలగించడంతో.. ఈ మేరకు ఆదా కానుంది. మొత్తం 375 రకాల వస్తువులపై జీఎస్‌టీ– రేట్లు– తగ్గాయి.

# ఆస్పత్రి బకెట్‌లో నవజాత శిశువు

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా గిద్దలూరులో అమానవీయ ఘటన చోటు–చేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును బకెట్‌లో పెట్టి బాలింత వెళ్లిపోయింది. ప్రసవం కోసం సోమవారం అర్ధరాత్రి గిద్దలూరులోని ఓ ప్రైవేటు– ఆస్పత్రికి గర్భిణి వచ్చింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలోని వాష్‌రూమ్ వద్ద ఆమెకు ప్రసవం అయింది. పుట్టిన మగశిశువును అక్కడే ఉన్న ఓ బకెట్‌లో వదిలి వెళ్లిపోయింది. తర్వాత శిశువు ఏడుపు వినిపించడంతో ఆస్పత్రి సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. శిశువును మరో ప్రైవేటు– ఆస్పత్రికి తరలించిన సిబ్బది.. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.

# సింగరేణి అభ్యున్నతికి కృషి

## కాకా నుంచి నేటి వరకు ప్రత్యేక శ్రద్ధ: వివేక్

**పెద్దపలి**

సింగరేణి సంస్థ లాభాల్లో ఉండడానికి దివంగత నేత, తన తండ్రి కాకా వెంకటస్వామి కారమణని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కాకా నుంచి తన తనయుడి వరకు సింగరేణి ఉన్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ ఏరియాలో ఉన్న దుర్గా మాత మండపంలో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. 1995లో సింగరేణి నష్టాల్లోకి వెళితే ఆనాటి కేంద్ర మంత్రి, తన తండ్రి కాకా వెంకటస్వామి ప్రధానిని ఒప్పించి సింగరేణికి రూ.10 వేల కోట్లు–సహకారం అందించారని గుర్తు చేశారు. ఇవాళ సింగరేణి లాభాల్లో ఉందంటే దానికి కారణం కాక వెంకటస్వామి అని అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కాకా వెంకటస్వామి నుంచి తన కుమారుడు, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వరకు కృషి చేస్తున్నారని చెప్పారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్న కాలంలో రామగుండం ఫెర్టిలైజర్ కంపెనీ మూతపడితే.. దానిని తెరిపించడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.6 వేల కోట్ల ఆర్థిక సహాయం అందేలా చూశానని గుర్తు చేశారు.

# పోలీసుల నుంచి తప్పించుకున్న ప్రభాకర్

## 15బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న పోలీసులు

**రాజమండ్రి**

పోలీసుల ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్న కరడుగట్టిన నేరగాడు బత్తుల ప్రభాకర్ కోసం ఏపీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఏపీతో పాటు– తెలంగాణలోనూ గాలింపు కొనసాగుతోంది. అతడిని పట్టు–కునేందుకు 15 బృందాలను ఏర్పాటు– చేశారు. ఈ బృందాల్లో 10 మంది సీఐలు, 15 మంది ఎస్సైలు, 40 మంది సిబ్బంది ఉన్నారు. ఈ మేరకు కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ తెలిపారు. ప్రత్యేక బృందాన్ని హైదరాబాద్ కూడా పంపించినట్లు–వెల్లడించారు. త్వరలోనే ప్రభాకర్‌ను పట్టుకుంటామన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరు వద్ద సోమవారం రాత్రి బత్తుల ప్రభాకర్ తప్పించుకుని పారిపోయాడు. రాజమహేంద్రవరం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రభాకర్, మరో ఇద్దరు గంజాయి నిందితులను సోమవారం ఉదయం విజయవాడలోని న్యాయస్థానానికి తీసుకెళ్లారు. విజయవాడకు చెందిన ఓ ఏఎస్సై, ఇద్దరు ఎస్కార్ట్ సిబ్బంది వారిని తిరిగి తీసుకువస్తున్న క్రమంలో గంజాయి నిందితులిద్దరికీ కలిపి సంకెళ్ల వేయగా, ప్రభాకర్ రెండు చేతులకు కలిపి సంకెళ్లు వేశారు. దారిలో దుద్దుకూరులోని రోడ్డు పక్కన హోటల్ వద్ద వాహనం ఆపారు. మూత్రం వస్తుందని ప్రభాకర్ చెప్పడంతో అతడి కుడి చేతి సంకెళ్లు తొలగించగా.. పొలాల్లోకి దూకి పారిపోయాడు. పది నిమిషాల్లో కారాగారానికి చేరుకుంటారనగా ఈ ఘటన చోటు– చేసుకోవడం గమనార్హం. చిత్తూరుకు చెందిన ప్రభాకర్ విద్యా సంస్థలు, ఆసుపత్రులే లక్ష్యంగా చోరీలు చేస్తుంటాడు. ఇతడిపై తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలో 42 కేసులు ఉన్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటకలో 44 వరకు కేసులున్నాయి. అతడు గతంలోనూ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకుపోయాడు. అయినా అతడిని తరలించే క్రమంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.ప్రిజం పబ్ కాల్పుల కేసు నిందితుడు బత్తుల ప్రభాకర్ పోలీసుల చెర నుంచి తప్పించుకున్నాడు. కోర్టులో ప్రొడ్యూస్ చేసి తిరిగి రాజమండ్రి జైలుకు తరలించే క్రమంలో ఓ దాబా వద్ద కారు ఆపారు పోలీసులు. ఇదే అదునుగా భావించిన ప్రభాకర్ పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. ప్రభాకర్ పారిపోవడంతో షాక్‌కు గురైన పోలీసులు నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ కాల్పుల కేసులో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గతంలో బత్తుల ప్రభాకర్ దగ్గర 500కు పైగా బుల్లెట్లు– స్వాధీనం చేసుకున్నారు గచ్చిబౌలి పోలీసులు. ఈ కేసులో అరెస్ట్ అయిన బత్తుల ప్రభాకర్ ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్ లో భాగంగా జైల్లో ఉన్నాడు. ఏపీలోనూ ప్రభాకర్ పై అనేక కేసులు నమోదు అయ్యాయి. ఇందులో భాగంగానే ప్రభాకర్ ను పీటీ– వారెంట్ మీద హైదరాబాద్ నుంచి తీసుకెళ్లారు ఏపీ పోలీసులు.

# యూదులకు రాష్ట్రపతి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,**

మంగళవారం యూదుల నూతన సంవత్సరమైన 'రోష్ హషానా' సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదు సమాజానికి, ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం యూదులందరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యంతో నిండిన సంవత్సరం కావాలని ముర్ము ఆకాంక్షించారు. ఈమేరకు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకి ప్రధాని నరేంద్ర మోడీ రోష్ హషానా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్ ఇజ్రాయిల్ విదేశాంగ శాఖామంత్రి గిడాన్ సార్‌కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

## కెరీర్ ఆవకాశాలకు పెద్దపీట

**బీజింగ్,**

'అమెరికా ఫస్ట్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది. కాగా, ఇటీ–వల ట్రంప్ హెచ్ –1బి వీసా దరఖాస్తు వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడింది. విదేశీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలంటేనే బెంబెలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది.

# లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో కస్టమ్స్ దాడులు

## నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ నివాసాల్లో సోదాలు

**కొచ్చి,**

మలయాళం స్టార్ హీరోస్ దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్ నివాసాలపై కస్టమ్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడులు మంగళవారం కొచ్చిలో పృథ్వీరాజ్ థేవరాలోని ఇంట్లో, అలాగే దుల్కర్ సల్మాన్ పనమ్పిల్లి నగర్‌లోని ఇంట్లో జరిగాయి. పృథ్వీరాజ్ తిరువనంతపురంలోని ఇంటిని కూడా అధికారులు తనిఖీ నిర్వహించారు. భూటాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌పై కస్టమ్స్ అధికారులు దేశవ్యాప్తంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖుల ఇళ్లపై దాడులు చేపట్టారు. కేరళలోని కొచ్చి, కోజికోడ్, మలప్పురంతో సహా దాదాపు 30 ప్రాంతాల్లో ఈ దాడులను ఏకకాలంలో కస్టమ్స్ అధికారులు చేపట్టారు. ఈ ఆపరేషన్‌కు 'నమ్‌కూర్' అని పేరు పెట్టారు. భూటాన్ సైన్యం ఉపయోగించిన లగ్జరీ కార్లను వేలంలో తక్కువ ధరలకు విక్రయించారు. అయితే ఈ పాత వాహనాలను కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా భారత్‌లోకి అక్రమంగా తరలిస్తున్నట్లు– కస్టమ్స్ అధికారులకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో దేశ వ్యాప్తంగా పలువురు, సినీ , రాజకీయ, వ్యాపార ప్రముఖుల నివాసాలపై కస్టమ్స్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ హై–ఎండ్ వాహనాలను ముందుగా హిమాచల్ ప్రదేశ్‌కు అక్రమంగా రవాణా చేసి, అక్కడ తాత్కాలిక చిరునామాలతో రిజిస్టర్ చేసుకుంటారు ఈ లగ్జరీ కార్ల ముఠా. ఆ తర్వాత వీటిని ప్రముఖ సినీ నటు–లు, వ్యాపారవేత్తలకు ఓ ముఠా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు– అధికారులు గుర్తించారు. ఈ అక్రమ రవాణా కోసం ఏజెంట్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు–చేసుకున్నారని అధికారులు తెలిపారు. భూటాన్– భారత్ మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల్లోని లసుగులను ఉపయోగించుకుని ఈ స్మగ్లింగ్‌కు పాల్పడు తున్నారని సమాచారం. భూటాన్‌లో ఈ వాహనాలను వేలంలో కొనడం చట్టబద్ధమే అయినప్పటికీ, భారత్‌లోకి సరైన పన్నులు చెల్లించకుండా తీసుకువచ్చి అమ్మడం కస్టమ్స్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ కేరళ, లక్షద్వీప్ కమిషనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. సినీనటు–ల ఇళ్లతో పాటు– కలమస్సేరిలోని వ్యాపారవేత్తల నివాసాలు, మలప్పురం, కోజికోడ్‌లోని కార్ డీలర్‌షిప్‌లపై కూడా అధికారులు దాడులు చేస్తున్నారు. ఈ వాహనాలను కొనుగోలు చేసిన వారి జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఆ జాబితాలోని ప్రముఖుల ఇళ్లలో సోదాలు చేసి, నిజానిజాలను నిర్ధారించుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

## ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం

## ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు

## సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు

## అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సిఎం చంద్రబాబు

**అమరావతి,**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబళయ్లూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు– జీవితకాలం 70 ఏళు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు– ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు–÷–నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు– జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## రౌఫ్ ఓవరాక్షన్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్

పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఓవరాక్షన్‌కు టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో 6 వికెట్ల




తేడాతో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా హరీస్ రౌఫ్ అతిగా ప్రవర్తించాడు. భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను తన చర్యలతో కవ్వించాడు. అభిషేక్ శర్మతో గొడవకు దిగాడు.అయితే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ అతను




చేసిన సంజ్ఞలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత్‌కు చెందిన 6 రఫేల్ జెట్ ఫైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు సైగలు చేశాడు. హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ పాకిస్థాన్ మాత్రం అతని అండగా నిలుస్తుంది. ఆ దేశానికి చెందిన మహిళా క్రికెటర్లు, ఫుట్ బాల్ ప్లేయర్లు హరీస్ రౌఫ్‌కు అండగా 6-0 సంజ్ఞలు చేస్తున్నారు.అతని సతీమణి సైతం హరీస్ రౌఫ్‌ను వెనకెసుకొచ్చింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం మాత్రం తామే గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది. అయితే ఈ మ్యాచ్ రోజే హరీస్ రౌఫ్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయమో లేక మ్యాచ్ తర్వాతో తెలియదు కానీ.. హరీస్ రౌఫ్ సైగలను మడిచి పెట్టుకోవాలని సంజ్ఞలు చేశాడు. ఈ వీడియోతో పాటు హరీస్ రౌఫ్ సంజ్ఞలను ఎడిట్ చేసి కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. కౌంటర్ అదిరిపోయిందని కామెంట్ చేస్తున్నారు.ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన 6 రఫేల్ జెట్లను కూల్చామని పాకిస్థాన్ అబద్దపు ప్రకటన చేసింది. ఇప్పటి వరకు ఈ 6 జెట్ ఫైట్స్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు. కానీ ఆ దేశ ఆటగాళ్లు ఇదే విషయాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.




## ఘనంగా బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక

### చరిత్ర సృష్టించిన ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ

2025 ఏడాదికిగానూ ఫుట్‌బాల్‌కు సంబంధించిన బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. సెప్టెంబర్ 23న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని థియేటర్ డ్యూ షాటెలెట్ వేదికగా బాలన్ డీఓర్ 69వ ఎడిషన్ అవార్డులు ప్రదానం చేశారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫుట్‌బాల్ అవార్డుల్లో బాలన్ డీఓర్ ఒకటి. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీలు చరిత్ర సృష్టించారు.ఔస్మాన్ డెంబెలె 2024-25 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పారిస్ సెయింట్- జెర్మెన్ (%ూూ+%) జట్టుకు సేవలు అందించాడు. మొత్తం 35 గోల్స్ సాధించడంతో పాటు 14 అసిస్ట్స్ సైతం అందించాడు. లిగ్ 1, ఫ్రెంచ్ కప్ ముఖ్యంగా యూఈఫ్ఏ ఛాంపియన్స్ లీగ్ టైటిల్ విజేతగా నిలపడంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ విజయంతో ఔస్మాన్ డెంబెలె అవార్డు గెలిచిన 6వ ఫ్రెంచ్ ఫుటుబాల్ ఆటగాడిగా నిలిచాడు. ఐటానా బోన్మాటీ వరుసగా 3వసారి వీమెన్ బాలన్ డి'ఓర్ 2025 అవార్డు గెలిచింది. 2018లో ఈ అవార్డు ప్రారంభించినప్పటి నుండి 3వ సారి అవార్డు దక్కించుకుని ఈ ఘనత సాధించిన మొదటి ప్లేయర్ అయింది. అలాగే, పారిస్ సెయింట్-జెర్మెన్, ఆర్సెనల్ జట్లు పురుషులు, మహిళల ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ క్లబ్ జట్లుగా నిలిచాయి. లూయిస్ ఎన్‌రికే, సరినా విగ్‌మన్ పురుషుల, మహిళల జోహాన్ క్రూఫ్ ట్రోఫీ సాధించారు. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ సహాబాలన్ డి'ఓర్ 2025 అవార్డు వేడుకలో విజేతలుగా నిలిచారు. లమినే ఎమల్ అనే 18 సంవత్సరాల టీనేజ్ సంచలనం ఫుట్‌బాల్ లో అత్యుత్తమంగా ఎదుగుతున్న ప్లేయర్‌గా కాపా ట్రోఫీని రెండవసారి గెలుచుకున్నాడు. బార్సెలోనా మహిళల కోపా ట్రోఫీని కైవసం చేసుకుంది. విక్కీ లోపెజ్ ఈ అవార్డును గెలిచిన మొదటి మహిళగా నిలిచింది.ఇటలీ, మాంచెస్టర్ సిటి గోల్‌కీపర్ జియాన్‌లూజీ డొనారుమ్మా %ూూ+%కి మొదటి %ఖజుఖీూ% ఛాంపియన్స్ లీగ్ టైటిల్ రావడంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతడిని యాచిన్ ట్రోఫీ వరించింది. %జుఖ=ూ% మహిళల %ఖజుఖీూ% టైటిల్ గెలిపించడంలో కీలకంగా వ్యవహరించిన ఇంగ్లాండ్ కు చెందిన హాన్నా హాంప్టన్ మహిళల యాచిన్ ట్రోఫీని గెలుచుకుంది. %ఝుఖు% ఫౌండేషన్ సోక్రటెస్ అవార్డు నెగ్గింది. ఇది ఫుట్‌బాలర్ కు మానవతావాద సేవలకు గుర్తింపుగా ఇచ్చే అవార్డు. ఈ ఫౌండేషన్ %ూూ+% మేనేజర్ లూయిస్ ఎన్‌రికేకి చెందినదని తెలిసిందే. తన కుమార్తె క్యాన్సర్ బారిన పడి చనిపోవడంతో అందుకు గుర్తుగా పేదలు, చిన్నారులకు సేవలు చేసే వారిని సత్కరిస్తున్నారు.

## అనవసరంగా కవ్వించారు..

### బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు


### పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హారీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్థానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఓటములను కప్పి పుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లించేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపోయారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవారం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి. లంక-బంగ్లా మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఇండియా-బంగ్లా మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. 2023 లో టోర్నీ గెలిచిన భారత్, డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది.



## జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్





అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.



# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

## కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, (అక్షరకలం ):

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు–తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

# మన గ్రోమోర్ సెంటర్ పరిశీలన ... .

## - వ్యవసాయ అధికారి రహమాన్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (అక్షర కలం):

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రోమోర్ సెంటర్ ను మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహిమాన్ పరిశీలించారు. బుధవారం నాడు రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా కార్యక్రమాన్ని తాను పరిశీలించారు. ఈ విషయమై స్థానిక విలేకరులతో ఏవో రహిమాన్ మాట్లాడుతూ బుధవారం నాడు మరికల్ మండల కేంద్రానికి 13 వందలు యూరియా సంచులు వచ్చాయన్నారు. ఇట్టి యూరియా సంచులను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో మరికల్ మండలంలో రైతులకు 46వేల యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బిసి లు, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి :

## గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్



చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

ప్రజాస్వామ్య వ్యవస్థలో బిసి లు, ముఖ్యంగా మహిళలు కూడా భాగస్వాములు కావాలని, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, అభివృద్ధి ఫలాలలో మన వాటా మనకు దక్కాలని, అందులో గౌడ్ లు ముఖ్యపాత్ర పోషించాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గోపా జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య పునాదులు బలంగా ఉండాలంటే చట్టసభలలో మన బీసీల వాటా ప్రకారం మనం ఉండాలని, అప్పుడు మాత్రమే అభివృద్ధికి దగ్గరవుతామని తెలిపారు. బీసీలు ముఖ్యంగా గౌడ్ లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడు మాత్రమే అందరికీ సమన్యాయం అందుతుందని చెప్పారు. అందుకే మనమంతా చదువుకొని చైతన్యవంతులు కావాలని, ఆ చైతన్యంతోనే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ ను నల్లగొండ జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో గోపా రాష్ట్ర నాయకులు జనగాం రవీందర్ గౌడ్, యల్మకంటి మీరయ్య గౌడ్, మాదు సైదులు గౌడ్,, రేగుల గడ్డ నరసింహ గౌడ్, కప్పల రాజీవ్ గౌడ్, సిద్ధ గొని పరమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని లాల్ బహదూర్ గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, జిల్లా కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ పోగుల నగేష్ గౌడ్,. గోప గౌరవ సలహాదారులు దూసరి కిరణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పంతంగి కర్ణాకర్ గౌడ్, రాచకొండ జానయ్య గౌడ్, ఉయ్యాల వెంకటేష్ గౌడ్, నాగరాజు గౌడ్, అనంతుల భాస్కర్ గౌడ్, సునీల్ గౌడ్ పాల్గొన్నారు.


# నిమజ్జనానికి నోచుకోని బతుకమ్మలు..

## బుద్ధవనంలో బతుకమ్మకు అవమానం..

నాగార్జున సాగర్, సెప్టెంబర్ 24 (అక్షరకలం ):నందికొండ మున్సిపాలిటీ లో మంగళవారం నాడు బుద్ధ వనం లో జరిగిన తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగైన బతుకమ్మ వేడుకలపై బుద్ధవనం అధికారులు అంతులేని నిర్లక్ష్యం చూపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిమజ్జనానికి బతుకమ్మలు నోచుకోలేదు దీనితో బతుకమ్మలను నిమజ్జనం చేసే సంప్రదాయంపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి.మంగళవారం సాయంత్రం బుద్ధ వనంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు బుద్ధ వనం ముఖ్య అధికారులు ఎవరూ హాజరు కాకపోవడం దీనితో స్థానికులు బతుకమ్మ సంబరాలు ఎవరికి వారు నిర్వహించుకుని వెను తిరగండం జరిగింది.



మంగళవారం బుద్ధ వనం అధికారుల గైర్హాజరీతోనామ మాత్రంగా జరిగిన బతుకమ్మ సంబరాలు వెలవెల పోవడమే కాకుండా వాటికి సంబంధించిన నిమజ్జన కార్యక్రమాలు కూడా నిర్వహించకపోవడం , పలు విమర్శలకు తావిస్తోంది. బతుకమ్మ సంబరాలు అయిన వెంటనే వాటిని నిమజ్జనం చేసే బాధ్యత నిర్వాహక అధికారులు తీసుకుంటారు కానీ వారు ఎవరు హాజరు కాకపోవటంతో వాటిని పట్టించుకునే వారు లేక ఎక్కడి బతుకమ్మలను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు . కేవలం ఒకటి రెండు బతుకమ్మలను మాత్రమే నామమాత్రంగా బుద్ధ వనంలోని బుద్ధుని పాదాల వద్ద ఉన్న లోటస్ పాండ్లో నిమజ్జనం చేయగా , దాదాపు ఎక్కువ సంఖ్యలో ఉన్న బతుకమ్మలను బుద్ధవనం అశోక చక్రం వద్ద నిర్వహించిన కార్యక్రమం వద్దనే వదిలి వెళ్లడం జరిగింది.బతుకమ్మలు బుధవారం మధ్యాహ్నం వరకు ఆరుబయట అలానే ఉండటం గమనార్హం.



# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

### ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం

### వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

### గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా






హైదరాబాద్,(అక్షరకలం ):

గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు–, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు– మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లోకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు–ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు–ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు– చేయాలని డిమాండ్ చేశారు.

# పేట శక్తి పీఠంను దర్శించుకోవడం నా పూర్వ జన్మ సుకృతం- సీరియల్ , సినీ నటి శ్రీమతి ఉషశ్రీ .



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (అక్షర కలం)

పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం , శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు శక్తి పీఠం అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ప్రముఖ తెలుగు సీరియల్ ,సినీ నటీ శ్రీమతి ఉషశ్రీ పేట శక్తి పీఠంను దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి , హోమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి శ్రీమతిఉషశ్రీ మాట్లాడుతూ పేట శక్తి పీఠంను దర్శించుకోవడం నా పూర్వ జన్మ సుకృతం, చాలా సంతోషదాయకమని అన్నారు. సాయంత్రం జ్ఞాన యజ్ఞంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో ప్రముఖ పండితులు శ్రీ జోషి రఘుప్రేమాచార్యులు భక్తులనుద్దేశించి ప్రవచనం చేయగా,ఇట్టి కార్యక్రమానికి సీరియల్ , సినీ నటీ శ్రీమతి ఉషశ్రీ అథితిగా పాల్గొన్నారు.మధ్యాహ్నం మరియు రాత్రి రెండు పూటలా వందలాది మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. ఇట్టి కార్యక్రమాలలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ఉట్కూర్ విభావసు పురోహిత్ , దోమ సుధాకర్ , నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అనాథ పిల్లలకు ఆర్థిక భరోసా

భువనగిరి సెప్టెంబర్ 24 అక్షరకలం:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన యస్ కె.అబ్బాస్,యస్ కె.జిలానీ దంపతులు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా అనాథలుగా మారిన ముగ్గురు కుమార్తెలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి భవిష్యత్ లో వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అలాగే అదే గ్రామానికి చెందిన సంగరాజు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.



# వృద్ధాశ్రమం, బాల సదనం, ఆకస్మిక తనిఖీ

## ...- సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (అక్షర కలం)



నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం హోమ్ నీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్యా నాయక్ బుధవారం అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా? హజరు పట్టికను పరిశీలించారు.



సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బం దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్స్ కి అరటిపండు , జమ, ఆపిల్, సపోటా పండ్లను అందజేశారు. సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలం గనుక అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వలిగొండ సెప్టెంబర్ 24 అక్షరకలం:

మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,శ్రీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త కొడితాల కర్ణాకర్,దామెర అంజయ్య,బుర్ర మల్లేష్, కొప్పుల బాలరాజు,జినుకల మల్లయ్య,లోతుకుంట రాములు,నల్ల రాములు, వెలిమినేటి పెంటయ్య, రెబ్బాస్ నరేష్,జినుకల నారాయణ,నల్ల రామచందర్, కొప్పుల దాసు,ఎండి దస్తగిరి, శివరాత్రి యాదయ్య,బత్తిని నరసింహ,బైకానీ బిక్షం,బద్దం భీమార్జున్ రెడ్డి,జినుకల నరసింహ,ఎర్ర సమ్మయ్య, పాల్గొన్నారు.

# హోటల్ 7 ఫ్యామిలీ రెస్టారెంట్ ని ఓపెన్ చేసిన ఎమ్మెల్యే.

అక్షర కలం,కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండలం ధోనియాల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ప్రారంభం అయిన హోటల్ 7 ఫామిలీ రెస్టారెంట్ను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ కి విప్పలపల్లి జితేందర్ యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనామత్ బాలునాయక్ మాట్లాడుతూ యువత చదువు రాజకీయాలతో పాటు సొంత వ్యాపారంలో కూడా రాణించి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని ఆయన అన్నారు. అంతేకాకుండా విప్పలపల్లి జితేందర్ యాదవ్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సీనియర్ నాయకులు దూదిపాల మధుసూదన్ రెడ్డి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి. పి ఏ సి ఎస్ చైర్మన్ దూదిపాల వెనుధర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసునూరి యుగంధర్ రెడ్డి. గంధం సురేష్. బక్కలయ్య. పేర్ల వెంకటయ్య. మురళి కూన భాను చందర్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# జిమ్‌కి జంటగా రాజ్, సమంత..

**మళ్లీ ఒకే కారులో ప్రత్యక్షం కావడంతో అంతా కన్‌ఫాం**

స్టార్ హీరోయిన్ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. ఇటీవల ఆమె పేరు బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు తో లింక్ అవుతుండటం పెద్ద చర్చగా మారింది. ఇద్దరూ తరచూ కలిసి కనిపించడం, వెకేషన్స్‌కు వెళ్లడం, రెస్టారెంట్లలో డిన్నర్స్ చేయడం, ఒకే కారులో ప్రయాణించడం, జిమ్ సెషన్స్‌లో కలిసి వర్కవుట్ చేయడం వంటి సంఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి సమంత, రాజ్ కలిసి బయటకు రావడం మళ్లీ ఈ చర్చలకు ఊతమిచ్చింది. ఇద్దరూ లైట్ పింక్ డ్రెస్‌లో కనిపించగా, తర్వాత ఒకే కారులో వెళ్లిపోవడం కెమెరాల్లో రికార్డ్ అయింది. ఆ వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. నెటిజన్లు, అభిమానులు "ఎప్పటి వరకు సైలెంట్‌గా ఉంటారు.. క్లారిటీ ఇవ్వాలి కదా" అంటూ సమంతను ప్రశ్నిస్తున్నారు. అయితే ఇప్పటివరకు సామ్ గానీ, రాజ్ గానీ ఏ విధమైన స్పందన లేదు. మరోవైపు రాజ్ వ్యక్తిగత జీవితం కూడా చర్చనీయాంశమే. ఆయనకు ఇప్పటికే శ్యామాలి తో వివాహం కాగా, ఒక కుమార్తె కూడా ఉంది. కొద్ది రోజుల క్రితం రాజ్–శ్యామాలి విడాకులు తీసుకుంటున్నారనే వార్తలు వెలువడ్డాయి. కానీ ఇద్దరూ ఆ విషయంపై ఏమీ మాట్లాడలేదు.



# రామ్ రాసిన పాట భాగ్యశ్రీ నోట



యువతలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక భాగ్యశ్రీ బోర్సే. రవితేజ 'మిస్టర్ బచ్చన్' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాలభామ రీసెంట్‌గా విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్' మూవీలో మెరిశారు. ప్రస్తుతం రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా'లో నటిస్తున్నారు. మహేశ్‌బాబు.పి దర్శకుడు. వచ్చే నెల 28న సినిమా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ సినిమాకోసం హీరో రామ్ కవిగా మారారు. ఈ సినిమాలో ఆయన ఓ పాట స్వయంగా రాశారు. అనిరుధ్ ఆ పాటను స్వరపరిచారు. ఇప్పటికే ఆ పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది. యువతను కూడా ఆకట్టుకున్నది. విశేషమేంటంటే.. ఈ పాటను రీసెంట్‌గా భాగ్యశ్రీ బోర్సే స్వయంగా ఆలపించింది. బ్యాగ్రౌండ్‌లో ఈ మెలోడీ ప్లే అవుతుంటే.. ఈ పాటలోని లిరిక్స్‌ని అందంగా ఆలపించారు భాగ్యశ్రీ బోర్సే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. రామ్, భాగ్యశ్రీ బోర్సే రిలేషన్‌లో ఉన్నట్టు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామ్ రాసిన పాటను భాగ్యశ్రీ పాడటం హాట్‌టాపిక్‌గా మారింది.

# అక్టోబర్‌లో సెట్స్‌పైకి..



వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా తాలూకు రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ 6 నుంచి మొదలుకానుంది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ వినోదాత్మక కుటుంబ కథను సిద్ధం చేశారట. ఆయన శైలి వినోదం, వ్యంగ్యం, భావోద్వేగాల కలబోతగా ఉంటుందని చెబుతున్నారు. వెంకటేష్ నటించిన 'నువ్వు నాకు నచ్చావు' 'మల్లీశ్వరి' చిత్రానికి త్రివిక్రమ్ మాటల రచయితగా పనిచేశారు. ఈ సినిమాల్లోని సంభాషణలు విజయంలో కీలక భూమిక పోషించాయి. దీంతో వీరిద్దరి తాజా చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు.

# 'దేవగుడి' రహస్యం

అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'దేవగుడి'. స్వీయ దర్శకనిర్మాణంలో బెల్లం రామకృష్ణారెడ్డి నిర్మించారు. ఇటీవల ఈ చిత్ర ఫస్టులుక్‌ను లాంచ్ చేశారు. దర్శకనిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'వినూత్న కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. దేవగుడి చుట్టూ అల్లుకున్న రహస్యం ఏమిటన్నది ఆసక్తిని పంచుతుంది. సంగీతానికి కూడా మంచి ప్రాధాన్యం ఉండే చిత్రమిది' అన్నారు. ఈ సినిమాలో తాము ఛాలెంజింగ్ రోల్స్ పోషిస్తున్నామని నాయకానాయికలు తెలిపారు. రఘుబాబు, అన్నపూర్ణమ్మ, రఘు కుంచె తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎస్.కె.మదీన్, దర్శకనిర్మాణం: బెల్లం రామకృష్ణారెడ్డి.



# సొగసు చూడ తరమా..

సిద్ధు జొన్నలగడ్డ, కథానాయకుడిగా రూపొందుతున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ప్రతిష్టాత్మక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ వేగవంతం చేశారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'మల్లిక గంధా..' చార్ట్ బస్టర్‌గా నిలిచిందని మేకర్స్ చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ సినిమాలోని రెండోపాటను మంగళవారం విడుదల చేశారు. అగ్ర కథానాయిక నయనతార ఈ పాటను లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు.



## తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠ కరమైనవి

### జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి








**సూర్యాపేట సెప్టెంబర్ 24 (అక్షరకలం ):**

బుధవారం పోషణ మాసం-2025 లో భాగంగా సూర్యాపేట పట్టణం 60 ఫీట్ రోడ్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపుట్టిన వెంటనే తల్లి పాలను శిశువుకు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని,తల్లి పాలలో ఉన్న పోషకాలు శిశువు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని,చిరుధాన్యాల ద్వారా తయారురు చేసిన పౌష్టికాహారం అందించాలన్నారు. తదుపరి గర్భిణీ లకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షర బ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిడిపిఓ లు కిరణ్మయి, సుబ్బలక్ష్మి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సూపర్ వైజర్లు, అంగన్వాడీ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

### - టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి .నరసింహ....

**నారాయణపేట జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 24, (అక్షర కలం)**




తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని నారాయణపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఎంపీడీఓ సుదర్శన్ గారికి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ, మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలి ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హొదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసీ వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలి కేటగిరి 1 ప్రకారం 15600, కేటగిరి 2 ప్రకారం 19500, కేటగిరి 3 ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులురాజు, వెంకటయ్య, కృష్ణయ్య, భీమ్ శప్ప, అశోక్, సాయిబాబా, మల్లేష్, గోపాల్ నాయక్, సిద్ది లక్ష్మి, లక్ష్మమ్మ, కథలప్ప, మహేష్, శంకర్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట మండలం, గగిలిపురంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చందంపేట, సెప్టెంబర్ 24 (అక్షర కలం ):**

బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చందంపేట మండలం, గగిలిపురం లో నిర్మాణంలో ఉన్న 2బి హెచ్ కె ఇండ్లను పరిశీలించారు. కాగా గ్రామానికి 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా దాదాపు అన్ని ఇల్లు పూర్తి అయ్యాయని గృహ నిర్మాణ శాఖ పీడీ జిల్లా కలెక్టర్ కు వివరించగా, తక్షణమే వాటిని లబ్ధిదారులకు కేటాయించి గృహప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చందంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలు, ప్రసవాలు, ఎనీమియా రోగులకు ఇస్తున్న చికిత్స, గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పిల్లలకు, పిల్లలకు మధ్య ఎడం పాటించడం, పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు అందించే చికిత్స,తదితర అంశాలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రవల్లికతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న స్వస్త్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## సీఎంఆర్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...



**కొల్చారం, సెప్టెంబర్ 24 ( అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురికి 1,41,000 వేల రూపాయలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సిఎంఆర్ చెక్కులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎంఆర్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కుల లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంఆర్ చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...- కొల్చారం ఎస్సై మోహీనుద్దీన్...

**కొల్చారం, సెప్టెంబర్ 24 ( అక్షర కలం):-**

సింగూరు నుంచి దిగువకునీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం కొల్చారం ఎస్సై మోహీనుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 70 క్యూసెక్కుల నీరు దిగువకు పెంచడం జరుగుతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారని, దీంతో మంజీరా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపర్లు, చేపల వేటకు వెళ్లేవారు మంజీరా నది వైపు వెళ్ళకూడదని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా ప్రవహించేఅవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలుఅప్రమత్తంగాఉండాలని, మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గేవరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు....

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్....

### - జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి....



**నర్సాపూర్, సెప్టెంబర్ 24( అక్షర కలం):-**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి అమ్మవారిప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండలు శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## విద్యుత్ తీగలు తగలడంతో లారీలో మంటలు..

### రామాయంపేటలో ఘోర ప్రమాదం తప్పింది..

### అగ్నిమాపక సిబ్బంది తక్షణ స్పందనతో ప్రాణాపాయం తప్పిన ఘటన..

**మెదక్ , సెప్టెంబర్ 24 ( అక్షర కలం ):**



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బీభత్స దృశ్యం చోటుచేసుకుంది. సీసీ రోడ్డు పనుల కోసం కంకర సరఫరా చేస్తూ వచ్చిన లారీపై విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి అక్కడి వాతావరణం కాసేపు ఉద్రిక్తంగా మారింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. వారి సమయోచిత చర్యతో పెద్ద ప్రమాదం తప్పి స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.అధికారుల సమాచారం ప్రకారం లారీ సుమారు 70 శాతం వరకు దగ్ధమై నష్టం వాటిల్లిందని వెల్లడించారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది.స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ముందుగానే తీగలను సరిచేసి ఉంటే ఈ ప్రమాదం తప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు మాత్రం “ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించామని వెల్లడించారు.

## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

**కొల్చారం, సెప్టెంబర్ 24 ( అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వసురాంతండా, వివిధ గ్రామాలలో వరి పంటలను బుధవారం కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పరిశీలించిన దానిలో కంకినాలి, మెడ వేరుపు, కాటుక తెగులు, వరి కాండం కుళ్ళు తెగులు గమనించడం జరిగిందని వారు తెలిపారు. ఒక ఎకరానికి ట్రై ఫ్లో సి స్లోబిన్, టేబుకానాలోలు 120 గ్రామ్స్ వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి కె సైంటిస్ట్ రవి, ప్రతాప్ రెడ్డి, ఏవో, పాల్గొన్నారు.



## సిద్దు నాయక్ ని పరామర్శించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి





**మిర్యాలగూడ సెప్టెంబర్ 24 అక్షర కలం**

యూరియా కోసం ధర్నా చేసిన గిరిజన యువకుడు సాయి సిద్దు నాయక్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి నడవ లేని స్థితిలో ఉన్న సాయి సిద్దు ను అతని స్వగ్రామం అయిన దామరచర్ల మండల పరిధిలోని గ్రామం కొత్తపేట తండా లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,ఎమ్మెల్సీకోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భూపాల్ రెడ్డి, మాజీ భగత్ కుమార్,విజయసింహా రెడ్డి మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ లు పరామర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి రాష్ట్రంలో ఆటవిక అరాచక రాజ్యం నడుస్తోందని ,పోలీస్ లను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారా ఇంత దారుణం ఉంటుందా విచక్షణ రహితంగా కొట్టారు. పోలీసులు అసలు దోషులు. కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి ఎగొట్టారు వాళ్ళను కొట్టాలి.సాయి సిద్దును కొట్టిన పోలీసులు లపై చర్యలు తీసుకోవాలి .జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వస్తుండు జిల్లాలో ఎస్పీ లు కూడా కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారనీ,జిల్లాలో అమాయకులను పలు కేసుల్లో ఇరికించి కొడుతున్నారు.రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది. అన్నారు. యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది ఈ ప్రభుత్వం పై



తిరుగుబాటు మొదలైంది ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదు ఈ జిల్లాలోనే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయింది.అయిన సిగ్గు లేదు ప్రభుత్వానికి .కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు.మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారు. ఎమ్మెల్యే లే యూరియా దందా చేస్తున్నారు.ఇప్పుడు సాయి సిద్దు కుటుంబాన్ని ఆదూకోవాలని డిమాండ్ చేస్తున్న అని అన్నారు ఆ కుటుంబం దిక్కేవరు పని చేసుకోలేంతగా బాగా కొట్టారు .పోలీసుల ను సెస్పెండ్ చేయాలనీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి,చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,బాలాజీ నాయక్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, బాబయ్య,కుర్ర శ్రీను నాయక్,ధనావత్ ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్,లింగా నాయక్, పి సి కె ప్రసాద్,బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఆరెంపులలో ఆనందోత్సవం

పొంగులేటి క్రీమ్ కలర్ కుర్తా పైజామా ప్రత్యేక ఆకర్షణ!





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 24:**

ఖమ్మం రూరల్ : ఆరెంపుల గ్రామం బుధవారం పండుగ వాతావరణంలో కళకళలాడింది. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గుమ్మాల వద్ద పూలతోరణాలు... ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు... గృహాల చుట్టూ వినిపించిన మంగళధ్వానాలు కొత్త జీవితానికి సంకేతాలు వెలిగించాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఈ గ్రామంలో గృహప్రవేశాలు ఘనంగా జరగగా... ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాకతో ఉత్సవం మరింత ఉప్పొంగింది. ఈ వేడుకలో మంత్రి పొంగులేటి వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా అందరి చూపులను కట్టిపడేసింది. ఆయన ధరించిన క్రీమ్ కలర్ కుర్తా పైజామా అందరి దృష్టిని తనవైపు తిప్పేసింది. గ్రామస్తులు "పొంగులేటి శీనన్న సాదాసీదా స్టైల్ ఎంత బాగుందో!" అంటూ చర్చించుకున్నారు. కొత్తగా గృహ ప్రవేశం చేసుకున్న వారందరికీ మంత్రి పొంగులేటి అభినందనలు తెలిపి... పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి.. జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జ్యోతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్-24:**



నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు యుఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యు.కె., సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్, ఐఈఎల్టిఎస్., జి.ఆర్.ఈ., జి మ్యాట్, పిటిఈ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయం లో ప్రవేశం పొంది ఉండాలని, వయస్సు 35 సంవత్సరాలకు మించరాదని తెలి పారు . ఆసక్తి గల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు ద్వారా నవంబర్ 19 లోగా దరఖా స్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

## మానవత్వం చాటిన రంజిత్ నాయక్

**అక్షర కలం/ భద్రాచలం ఆర్ సి**



భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న పదమూడు ఏళ్ల దివ్యాంగురాలు చిట్టిజీవనోపాధిసమస్యలతోసతమత మవుతోంది. తల్లి అనారోగ్యంతో మంచానికేపరిమితమవ్వగా,అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. పోషణలో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నవిషయాన్ని చిట్టి అమ్మమ అలిమా చేతన మీసేవ నిర్వాహకుడుభూక్యారంజిత్ నాయక్కుతెలపగామానవతాద ృక్పథంతోస్పందించారు. బుధవారంఆమె కుటుంబానికి అండగానిలుస్తూఇరవై ఐదు కిలోల బియ్యంను మదర్థెరిస్సా వ్యయస్థాపకఅధ్యక్షులుకొప్పులమురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్ లాంటి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకోని వారికి తోచిన సహాయం చేయాలని కోరారు .

ఈ కార్యక్రమంలో భూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 24:**

కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం.. బుధవారం న్యూఢిల్లీలో జరగ్గా.. ఖమ్మం ఎంపీ, స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా..కమిటీ చైర్మన్ డాక్టర్ నిషికాంత్ దూబే, రాజ్యసభ సభ్యులు, ప్రసిద్ధ తెలుగు సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, ఎంపీ, ప్రముఖ సినీనటి కంగనా రనౌత్.. పలు రాష్ట్రాల ఎంపీలతో కలిసి.. కీలక అంశాలపై చర్చించారు.



# పల్లె గడ్డ వాసులకు దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి. సిపిఐ(ఎం ఎల్ )మాస్ లైన్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్, సెప్టెంబర్ 24, (అక్షర కలం)**





నారాయణ పేట్ జిల్లా మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామస్తులకు దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలనీ, వారికి వ్యవసాయ భూములు, ఇండ్ల పై హక్కులు కల్పించాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు మరికల్ మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ పల్లెగడ్డ వాసులు 270, 271 సర్వే నంబర్ లలో ఇండ్లు కట్టుకొని తరతరాలుగా అక్కడే నివాసం ఉంటూ వ్యవసాయం చేస్తున్నారు. 280 కుటుంబాలు,1650 జనాభ కల్గిన గ్రామస్తులకు అన్నిరకాలుగా హక్కులు ఉన్నాయి. గ్రామ మ్యూటేషను రిజిస్టర్ లొ పేర్లు ఉన్నాయి, ఇండ్ల ట్యాక్సిలు కడుతున్నారు, కరెంట్ మీటర్ లు ఉన్నాయి. బిల్లులు కడుతున్నారు. సీసీ రోడ్లు నిర్మాణం, మిషన్ భగీరథ నీళ్లు, మురికి కాలువలు ఇలా అన్నీ కూడా ప్రభుత్వం మంజూరు చేసింది నిర్మాణం జరిగి ఉన్నాయి. గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి. ఈ సంవత్సరం 65 ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా పనులు నడుస్తున్నాయి. ఇలా ప్రభుత్వ నిబంధనలప్రకారం అన్నీ ఉన్నాయి. అయినా దేవాదాయ శాఖ వారు గ్రామస్తులకు 2018 నుండి దాఫదఫాలుగా నోటీసులు ఇస్తూ వారిని ఇండ్లు ఖాళీ చేయాలనీ, వ్యవసాయ భూములు వదిలేయాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారిమీద అక్రమంగా కేసులు బానాయించి హైదరాబాద్ వరకు పోలీస్ స్టేషన్ లు, కోర్టుల చుట్టు తిప్పుతున్నారు. ఈ పరిస్థితులలొ తరతరాలు గా జీవిస్తున్న గ్రామాన్ని వదిలి వారు ఎక్కడికి వెళ్ళలేరు.

కావున ప్రభుత్వం బాధ్యతగా వారికి వారి వ్యవసాయ భూములపై, ఇండ్లు ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించి మరోసారి నోటీసులు రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, గ్రామస్తులు హన్మంతు, చన్నయ్య, రాములు, కుర్మయ్య, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి, టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఏఐపికెఎంఎస్ నాయకులు హాజీమలాంగ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఎస్సై కి వినతిపత్రం .

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్, సెప్టెంబర్ 24, (అక్షర కలం)**



ఆటో లో బ్యాగు పెట్టుకొని సొంత గ్రామం పసుపులకు వస్తుండగా పడిపోయింద ని నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన కే.దీపక్ కుమార్ తెలిపారు. మరికల్ లో స్థానిక విలేకరుల సమావేశంలో కె.దీపక్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు నెల 8వ తేదీన ఆటోలో మరికల్ మండల కేంద్రానికి వస్తుండగా తన బ్యాగులో సర్టిఫికెట్లు, ఎస్ ఎస్సి మెమో, బోనఫైడ్, టీ సి ఎంతో విలువైన సర్టిఫికెట్లు ఉన్నాయని అట్టి బ్యాగు పడిపోయిందన్నారు. ఇట్టి విషయంపై మరికల్ పోలీస్ స్టేషన్లో సర్టిఫికెట్ల గల బ్యాగు పడిపోయిందని మరికల్ ఎస్సై రాము కు వినతి పత్రం అందజేసినట్లు ఆయన వివరించారు.

# ఖమ్మంలో పలువురిని పరామర్శించిన వద్దిరాజు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్,24:**





జిల్లాలో ఇటీవల మృతి చెందిన పలువురికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటలో బుధవారం మాజీ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన బండారు సూరయ్య చిత్రపటానికి అంజలి ఘటించారు. సూరయ్య భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు ఉన్నారు.

# ఈనెల 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఆమరణ దీక్షకు సంపూర్ణ మద్దతు .

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి. కృష్ణారావు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 24:**

సెప్టెంబర్ 26వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ బి సి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు . ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి.కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బి.సి.డిక్లరేషన్ సభలో బి.సి.లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసిందని , దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారామ్ లో కి వచ్చాక అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం కి పంపింది . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ ను అమలు జరిగేలా చూడాలని ఏవిధమైన అడ్డంకులు వచ్చినా వాటిని కాంగ్రెస్ పార్టీ పరిస్కరించి ఇచ్చిన మాటను ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని , ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు . బి.సి.ల స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం ఆమరణ దీక్ష కు పూనుకోవటమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని బి.సి.సంఘాలు పార్టీల కి అతీతంగా బీసీలు అందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెళ్ళూరి విజయకుమార్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంత లక్ష్మి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ , టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున్ , జిల్లా యూత్ అధ్యక్షుడు కూరపాటి సతీష్ , టౌన్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు .



# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు అన్ని రకాల వైద్య సేవల అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నల్లగొండ సెప్టెంబర్ 24(అక్షర కలం ):**

బుధవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, బుధవారం ఆస్పత్రికి వచ్చిన రోగుల ఓపి, ఏఎన్ సీ, శానిటేషన్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వివిధ రకాల రిజిస్టర్ ల నిర్వహణను ఆమె పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కు ఆస్పత్రి పని తీరును వివరించారు . అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీవో కార్యాలయ నూతన భవన నిర్మాణానికి గాను డిండి రోడ్ లో స్థలాన్ని పరిశీలించారు . దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్,దేవరకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ రవి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ ,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో డేనియల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మాంకాల గోపాల్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో బుధవారం జరిగిన ఆయన దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి నరసింహ పారిజాత గౌడ్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ యాదయ్య, మాంకాల లింగయ్య, చీమల వీరేశం, టేకుల అంజిరెడ్డి, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్, చిర్రగోని నరసింహ, జనగాం సత్యనారాయణ, అంశల శ్రవణ్, వట్టిపల్లి మల్లేశ, దొండ యాదయ్య, గోలి సురేష్, మంకాల జంగయ్య, మాంకాల మహేష్, మహంకాళ నరసింహ, బైకాని మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులు ఒక మండలంలో మూడు సంవత్సరాల కన్నా ఎక్కువ పనిచేయకూడదు

## స్థానిక నల్లగొండ ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో నల్లగొండ పార్లమెంటు కాంటెస్టెడ్ అభ్యర్థి శ్రీగోలి సైదులు సమావేశం



నల్లగొండ,సెప్టెంబర్ 24 (అక్షర కలం ):

. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో చాలా కాలంగా పంచాయతీ కార్యదర్శులు ఒక మండలంలో మూడు సంవత్సరాల కన్నా ఎక్కువ పనిచేయకూడదు కానీ నల్గొండ జిల్లాలో ఒకే మండలంలో సుమారు 6 నుంచి 8 సంవత్సరాలు ఒకే స్థానంలో కొనసాగుతున్నారు సొంత మండలంలో ఉద్యోగం చేయుటకు అనర్హులు, పనిచేస్తున్న కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ..జిల్లాలో 69 మంది కార్యదర్శులు ఫేక్ అటెండెన్స్ కొడితే ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు షోకాసులతోనే మామా అనిపించారు.. అధికార పార్టీకి అంటగాస్తు ఎన్నికల జాబితాను తారుమారు చేసిన సందర్భాలను చూసినాము మా దృష్టికి వచ్చాయి అలాంటివి కూడా జిల్లా యంత్రాంగానే దృష్టికి తీసుకువెళ్లడం కూడా జరిగింది. ఇలాంటి సందర్భాలలో ఎన్నికల నియమాలు ప్రకారం ప్రజలపై ప్రభావం చూపించగలిగేటటువంటి అధికారులను స్థానచలనం చేయవచ్చు అంతేకాకుండా వారి వారి సొంత గ్రామాలలో అదేవిధంగా సొంత మండలాల్లో పని చేస్తున్నటువంటి కార్యదర్శులను కూడా స్థానాచలనం చేయవచ్చు అంతేకాకుండా వారి వారి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్పై తమ మార్పు ఉండకుండా వారిని బదిలీ చేయడానికి అవకాశాలు ఉన్నయి అని ఇదే విషయంపై ఎన్నికల కమిషనర్ గారి ని తేదీ 25/08/2025 రోజున కలవడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా మేము మీ జిల్లా కలెక్టర్ గారి కి పంపిస్తాను అని మాకు హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికల కమిషన్ గారు చెప్పినట్టుగా నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి తేదీ 01/09/2025 రోజున మేమిచ్చిన అభ్యర్థనపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి లె.నం.676%u+ూజుజ-ూ=%/2025, తేదీ: 01.09.2025 ద్వారా పంపడం జరిగినది కానీ జిల్లా కలెక్టర్ గారు నేటి వరకు ఎలాంటి నివేదిక సేకరించకుండా అధికార పార్టీకి తలవంచుతున్నారో లేదా క్షేత్రస్థాయిలో ఉన్న ఉద్యోగులకు తలవంచుతున్నారు అర్థం కావడం లేదు కానీ భారత రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును మాత్రం కాలరాయడానికి ప్రయత్నం చేస్తున్న, ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నం చేస్తున్న సిబ్బందిని మాత్రం కాపాడుతున్నారు అనే విషయం అర్థమవుతుంది. నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామపంచాయతీ నుండి కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ లో గత పది సంవత్సరాలుగా ఓటు వేస్తున్న ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు పై కూడా అదే ఊరు చూపిస్తున్నా కూడా అధికార కాంగ్రెస్ పార్టీ లోకల్ నాయకులు ఒక్కగాను ఒక దళిత కుటుంబం ఉంటే వారి ఓటింగ్ తీసేసి వేరే ఊరికి మార్చడం జరిగింది ఇలాంటి ప్రభావితం చూపిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శిలపై కలెక్టర్ గారు ఎందుకు అంత అభిమానం చూపిస్తున్నారు అర్థం కావడం లేదు ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులను పక్కన పెడుతున్న కలెక్టర్ గారిపై రేపు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ గారిని కూడా కలుస్తూ, అదేవిధంగా భారత ప్రధాన ఎన్నికల అధికారి గారికి కూడా లేఖ రాయడం జరుగుతుంది అని తెలియజేస్తున్నాము.. ఈ కార్యక్రమంలో తెలగమల్లా యాదగిరి, బోగరి విజయ్ కుమార్ అద్దంకి రవీందర్ తెలగామల్ల మురళి పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆయురారోగ్యాలలు అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని ఘనంగా పూజ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

మిర్యాలగూడ సెప్టెంబర్ 24 అక్షర కలం

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ



సందర్భంగా చిలుకూరు గణేష్ జ్యోతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అని అన్నారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అందుకే నా వంతుగా అమ్మవారి కృపతో కొందరికి అన్న ప్రసాద వితరణ చేసామన్నారు. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకల సాయి విమల్ రెడ్డి శ్రీధర్ నాగమణి కరుణాకర్ బండి అభిలాష్ ,లక్ష్మణ్ ,మల్లిగంటి కృష్ణ,ఆంజనేయులు, పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్ 24, (అక్షర కలం)

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువత పలు వ్యాపారపరంగా అంచలంచలుగా అభివృద్ధి చెందాలని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో రాందేవ్ ప్యాషన్స్ బట్టల దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారాలలో యువత రాణించాలన్నారు. అనంతరం బట్టల దుకాణం యజమాని జగదీష్ ఆధ్వర్యం లో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి శలువతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా నారాయణపేట జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మరికల్ ప్రొఫెషనల్ ఎస్సై మహేశ్వరి కి



శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న, కాంగ్రెస్ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, నాయకులు రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, పి.రామకృష్ణ, గోవర్ధన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అన్వర్, గాజుల మహమ్మద్, పెంట మీది రాఘవేందర్, టైసన్ రాఘవేంద్ర, పాల్గొన్నారు.

# నర్వ మండలనికి చెందిన యువకులు తెలంగాణ జనసేన పార్టీ లో చేరికలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 24, (అక్షర కలం)



నర్వ మండల కేంద్రంలో తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన నాయకత్వాన్ని నీతి నిజాయితీ నాయకత్వం పైన చూపిస్తున్న గౌరవం అన్ని మతాలకు గౌరవిస్తూ హిందూ మతాన్ని కాపాడుతూ మానవతా ధర్మం రక్షకుడిగా రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని అభివృద్ధి పథంలో నడవాలని తపనపడే వ్యక్తి కోసం జనసేన పార్టీలోకి సాయి కిరణ్ గౌడ్ చొరవతో స్వచ్ఛందంగా పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారు నర్వ గ్రామానికి చెందిన యువకులు నరసింహ. సురేష్. ఎం రాము. వెంకటేష్. భాస్కర్. నర్సింలు. చందు.మహేష్. డి మహేష్ తదితరులు డాక్టర్ నీలకంఠం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ లోకి జనసేన కండువా కప్పిసాధారణంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ నీలకంఠం గౌడ్ మాట్లాడుతూ. యువత పెద్ద ఎత్తున. మక్తల్ నియోజకవర్గంలో. తెలంగాణ జనసేన పార్టీలో చేరుతున్నారు. ఎందుకంటే ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆయనను దేశ ప్రధాని మెచ్చిన నాయకుడు ఎంతోసేవగుణం ఆపదలో ఉన్న వాళ్లను అందుకోవడం రాజకీయం అంటే. డబ్బు కాదు. డబ్బు లేకున్నా రాజకీయం చేయవచ్చు అని చేసి చూపించిన వ్యక్తి యువతరాన్ని తను నమ్ముకొని ఉన్నవాళ్ళకు గొప్ప నాయకులను తయారు చేయాలని గట్టి సంకల్పంతో ఉన్న వ్యక్తి సామాన్యుడు కూడా రాజకీయ నాయకుడు అవ్వచ్చు అని నిరూపించిన వ్యక్తి అలాంటి వ్యక్తి వెనుక ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఎంతో గర్వకారమని అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో. తెలంగాణ లో మక్తల్ నియోజకవర్గంలో కూడా జనసేన పార్టీ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో. రామన్ గౌడ్. గౌ. డి బాల్ రెడ్డి. భీమేష్. పరుశురాం. ఉమేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో.. పార్లమెంట్ సందర్శించిన ఖమ్మం విద్యార్థులు

## ఈ అవకాశం కల్పించినందుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన అభినవ్ స్కూల్ పిల్లలు, యాజమాన్యం



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 24:


ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు లేఖతో విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవన సముదాయం, పార్లమెంట్ మ్యూజియాన్ని ఖమ్మం నగరంలోని అభినవ్ స్కూల్ విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఇటీవల ఈ పాఠశాల యాజమాన్యం ఎంపీకి విజ్ఞప్తి చేయడంతో.. వెంటనే స్పందించి ఢిల్లీలోని ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో అక్కడ సందర్శన ఏర్పాట్లు పర్యవేక్షించడమే గాక..స్వయంగా విద్యార్థులను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా..ఎంపీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ అత్యున్నత చట్టసభను సందర్శించడం ద్వారా.. ప్రజాస్వామ్య గొప్పతనం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడాలనే ఆకాంక్ష బాల్యం నుంచే మనసులో బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ విశేషాలు తెలియజేసి.. విద్యార్థులను ప్రోత్సహించిన ఎంపీ రఘురాం రెడ్డికి అభినవ్ స్కూల్ ప్రిన్సిపాల్ పారుపల్లి అరుణ, కరస్పాండెంట్ రమణ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి....

## సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

అక్షర కలం/ భద్రాచలం ఆర్ సి

ఐఏఎస్ అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు పైనుంచి రహదారి అత్యంత అధ్వానంగా తయారైన పట్టించుకునే నాధుడు లేడని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అధ్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బిఅధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఎనిమిది గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈరోడ్డుమరమ్మతులకు నోచుకోకపోవడంవల్ల ఎన్నోప్రమాదాలుసంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్దవెల్లబోసుకున్నారని అన్నారు. నలభై మూడు గిరిజన మండలాలకు జవాబుదారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంతఅద్వానంగాతయారైతేమారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓనే ఉన్న నేపథ్యంలోవెంటనేపంచాయతీ నిధులతోనైనాఐటీడీఏ( పధానరహ దారికిమరమ్మతులుచేపట్టాలనికోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం.ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకువచ్చినఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై



ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ జీవనజ్యోతి ఎస్ అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఆది పోసి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పిల్ల ఎంకన్న ఎం సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జి యస్ టి తగ్గింపు ప్రజలకు దసరా కానుక

## బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



అక్షర కలం /భద్రాచలం ఆర్ సి

భద్రాచలంలోని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా నివాసంలో ఈరోజుఉదయం ప్రెస్ మీట్ ని ర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసం దర్భంగా ఆయనమాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను భారాన్నితగ్గించడం పేద,మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.దేశానికిస్వా తంత్ర్యంవచ్చిన తర్వాత ఎనభైశాతం వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే మొదటిసారిజరుగుతుందని,ఈనిర్ణయాన్ని చారిత్రకంగా అభివర్ణించారు.ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు.నిత్యావసరవస్తువులకు ఐదు శాతంసాధ ారణ వస్తువులకు పద్దెనిమిది శాతం విలాసవంతమైన మరియు హానికరమైన వస్తువులకు నలభైశాతంపన్నువిధించబడుతున్నదని చెప్పారు.తోభై తొమ్మిది శాతం నిత్యావసర వస్తువులను 5% స్లాబ్‌లోకి మార్చడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, అలాగే “మేడ్ ఇన్ ఇండియా” ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ‘ఆత్మనిర్భర్ భారత్’ వైపు తీసుకుంటున్న దిశలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గసమక్షంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్మెంబర్ కుంజాధర్మ,జిల్లాఉపాధ్యక్షులుపసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నా యకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు,అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం.

## సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవి ఆకలిదప్పులను దూరం చేస్తుంది .

## అన్నపూర్ణాదేవి ఆహార దేవత

## ఉత్సవ కమిటి నిర్వాహకులు వెంకీస్వామి చౌదరి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడోవ రోజు కనకదుర్గమ్మ శ్రీ అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది . తోలుతూ శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉత్సవ కమిటి నిర్వాహకులు వెంకీస్వామి చౌదరి మాట్లాడుతూ శరన్నవరాత్రి మూడో రోజైన ఆశ్వయుజ శుద్ధ తృతీయ రోజు అన్నపూర్ణ అలంకారం వేస్తారు . అన్నపూర్ణాదేవిని ఆహార దేవతగా పూజిస్తారు . ఈ అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం దారిద్ర్యాన్ని దూరం చేస్తుంది . సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ ఆకలిదప్పులను దూరం చేస్తుంది . సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన అన్నపూర్ణను దర్శించుకుంటే ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది . జీవుల ఆకలి తీర్చడాన్ని మించినది ఇంకే లేదని చెప్పడమే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం . ఈ రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం , సమయస్ఫూర్తి , బుద్ధి కుశలత సొంతమవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కొట్టి మంగయ్య , జయమ్మ , సతీష్ , రజిని , కృష్ణ నాయక్ , రాంబాయి , ములకలపెల్లి విజయ్ , ఉమా , నవీన్ సాయి , శ్రీను స్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు .



# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు

దసరా సెలవుల సందర్భంగా విహార యాత్రలు, స్వంత గ్రామాలకు వెళ్ళే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం.

అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,వెంటనే తగు సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలి .

**నల్గొండ సెప్టెంబర్ 24 (అక్షరకలం ):**

దసరా సెలవులు సందర్భంగా స్వంత గ్రామాలకు,విహార యాత్రలకు వెళ్ళే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబ%శీ%ధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు.

1.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి.2.సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు.

3 మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

4.పనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్దించుకోవాలి.వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి.

5.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి.

6.నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

7.మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి.

8.మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి.

9.మీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి.

10.మీ కాలనీల వాసులు " గస్తీ" తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి.

11.ఏప్పుటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి.

12.మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు.

# "వాడపల్లి పోలీస్ స్టేషన్లో... యువకుడి పై థర్డ్ డిగ్రీ..,

యూరియాపై ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ...

విచారణ కొరకు పిలిచి కొట్టారని...!

మిర్యాలగూడ సబ్ డివిజన్ వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పై " బుధవారం పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం.

**నల్గొండ సెప్టెంబర్ 24 (అక్షరకలం ):**

తేది 02-09-2025 రోజున సాయంత్రం వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ దామరచర్ల మండలం కొత్త పేట తండాకు చెందిన సాయి సిద్దు, సుమన్ మరియు వీరి స్నేహితులు కలిసి ఊరి చివర ఆరుబయట మద్యం సేవిస్తారు.అదే క్రమంలో సాయి సిద్దు,అన్న ఆయన నవీన్, మరో వ్యక్తి అక్కడికి చేరుకొని చిన్న విషయంలో వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంటుంది.ఇట్టి ఘర్షణలో సుమన్ కొట్టగా,నవీన్ కి తలకు చిన్న గాయం అయితది.అది మనసులో పెట్టుకొని మళ్ళీ సాయి సిద్దు మరియు సాయి సిద్దు అన్న అయిన నవీన్ లు కలిసి అదే రోజు రాత్రి సుమన్ ఇంటి వద్దకు వెళ్ళి అక్కడ సుమన్ గురించి వెతకగా అతను ఇంటి వద్ద లేడని తెలిసి సుమన్ తల్లిదండ్రుల పై విచక్షణారహితంగా దాడి చేస్తారు.ఈ దాడిలో సుమన్ తల్లికి ముక్కు ఫ్యాక్షర్ కాగా తండ్రికి పక్కటెముకలకు గాయాలు అయినాయి.ఇట్టి విషయంలో రెండు వర్గాలపై రెండు కేసులు నమోదు చేయడం జరుగింది. ఈ కేసు విషయంలో తేదీ 09-09-2025 రోజున సాయి సిద్దు మరియు నవీన్ లను రిమాండు కి తరలించడం జరిగింది. తేదీ 03-09-2025 తేదీ రోజున సాయి సిద్దు మిర్యాలగూడ 1 వ పట్టణం పరిధిలోని చింతపల్లి %శ%- రోడ్డు వద్ద రైతులతో పాటు యూరియా కొరత పైన ధర్నా చేసినాడని, మనసులో పెట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి విచక్షణరహితంగా కొట్టాడని ఆరోపణ అవాస్తవం. కేవలం వీరిపైన ఘర్షణలో నమోదైన కేసు విషయంలో వైద్య పరీక్షలు (మెడికల్ పిట్నెస్) చేయించి పూర్తి ఆధారాలతో రిమాండుకు తరలించడం జరిగింది.

మీడియా మిత్రులకు విజ్ఞప్తి..! ...

పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా అవాస్తవాలు, ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య కథనాలు ప్రచురించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. నేరాల నియంత్రణకు జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు శ్రమిస్తోంది. ఈ వాస్తవ విషయాలను ప్రచురించాలని కోరడమైనది.

శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..ఎస్పీ, నల్లగొండ.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్-24:**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి

అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండండి.

ఈ విడత ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు-

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేయాలి-జిల్లా కల్

అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.






**సూర్యాపేట సెప్టెంబర్ 24 (అక్షర కలం)**

బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ కు సంబంధించి గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు 2,389 /- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయలు మద్దతు ధరను ప్రకటించిందని, సన్నరకం ధాన్యానికి క్వింటలుకు 500 /-రూపాయలు అదనంగా బోనస్ ను ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పది లక్షల 30 వేల 868 మెట్రిక్ టన్నుల దాన్యం ఉత్పత్తి రాగలదని అంచనా వేయడం జరిగిందని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 430880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనేందుకు ప్రణాళిక రూపొందించాలని వివిధ ప్రభుత్వ ఏజెన్సీలను ఆయన ఆదేశించారు. తక్కిన ధాన్యాన్ని మిల్లర్లు, ట్రేడర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అక్టోబర్ 20 నుంచి ధాన్యం వచ్చేందుకు ఆస్కారం ఉన్నందున అక్టోబర్ మొదటి వారంలోనే జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన 336 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఐకెపి, పిఎసిఎస్, సివిల్ సప్లై తదితర శాఖల అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో 1,18,681 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని 107,501 మెట్రిక్ టన్నుల దొడ్డు దాన్యాన్ని మొత్తం రెండు లక్షల ఇరవై ఆరువేల 182 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రబిలో 337 747 మె. టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మండలాల వారిగా వచ్చే ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలన్నారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఏ గ్రామంలో ఏ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. గత సంవత్సరం కన్నా తక్కువగా కొనుగోలు కేంద్రాలు ఉండడానికి వీలులేదని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై వెంటనే డి ఆర్ డి ఓ ,డి సి ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, మెప్మా అధికారులు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ఏర్పాట్ల పై సమీక్షించాలని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆయా మండలాలు ,గ్రామాల వారీగా వచ్చే దాన్యంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. గతంలో తప్పు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఎట్టి పరిస్థితులలో ఈ ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటాయించవద్దని ఆదేశించారు .ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు .ఈ సంవత్సరం కోటి 77 లక్షల 2,000 గన్ని బ్యాగులు అవసరం కాగా, గోడౌన్లలో అందుబాటులో ఉన్న గన్ని బ్యాగులు వాడినవి కాకుండా మొత్తం 43 లక్షల 10610 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఇంకా 64 లక్షల 61 390 గన్ని బ్యాగులు అవసరం ఉన్నాయని అధికారులు జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు ఎలాంటి సమస్య రాకుండా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను వెహికల్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సెల్ లో ట్రాన్స్పోర్ట్ ,పౌరసరఫర, జిల్లా మేనేజర్ ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ తో సహా అందరు ఉండేలా ఏర్పాటు చేసి ప్రతిరోజు ఏ వాహనం ఎక్కడ వెళ్తున్నది మానిటర్ చేయాలని, ప్రతిరోజు తనకు వివరాలను పంపించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ముందే అవగాహన కల్పించాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు మాట్లాడుతూ మిల్లర్లు 2025- 26 ధాన్యం కొనుగోలు సందర్భంగా బ్యాంకు గ్యారంటీలను తప్పనిసరిగా ముందే ఇవ్వాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఒకసారి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత పూర్తి బాధ్యత ఆ కొనుగోలు కేంద్రం ఇన్చార్జిదేనని దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడిసిపోకుండా, ఇతర ఇబ్బందులు కాకుండా కొనుగోలు కేంద్రం ఇన్చార్జి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరానికి గాను పత్తి కొనుగోలు పై సమీక్షించారు.ఈ సంవత్సరం 83927 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు రానుందని,ప్రభుత్వం పత్తికి క్వింటాలు కు 8110/- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని,జిల్లాలో 6 కోనుగోలు కేంద్రాలు ఉన్నాయని,గత సంవత్సరం 3033689 క్వింటాళ్ల కొనుగోలు చేశామని సి సి ఐ అధికారి,మార్కెటింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రాకను బట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్ ప్రకారం షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మార్కెటింగ్ అధికారులు సమావేశాన్ని నిర్వహించి షెడ్యూల్ రూపొందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిన్నింగ్ మిల్లులో ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ అప్పారావు, జిల్లా కోపరేటివ్ అధికారి పద్మ ,జిల్లా మార్కెటింగ్ అధికారి సతీష్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వి .మధు, లీగల్ మెట్రోలజీ అధికారి చిట్టిబాబు, ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రకాష్ రెడ్డి, ఆదిత్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు: మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ...

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్ 24,**



**(అక్షర కలం)**

ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ టౌన్, బస్టాండ్ లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆస్తిరక్షణ మరియు దొంగతనాల నివారణ లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.ఈరోజు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనం



**అక్షర కలం ,ఆమనగల్లు :**

ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వీరబ్రహ్మ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నరసింహ, డాక్టర్ శ్రీనివాస్, మంచుకొండ విష్ణువర్ధన్, అర్థం లక్ష్మయ్య, ఆర్యవైశ్య నాయకులు కంద లింగయ్య, అశోక్, అశోక్,విడియాల ఆనంద్, ఉప్పల శ్యామ్, కొరి రమేష్, జూలూరు నరసింహ, నటరాజ్ యాదయ్య,మేడిశెట్టి శ్రీధర్,కండె లింగయ్య నాగరాజు, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి గా అమ్మవారి అలంకారణ

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,టాస్క్ సీ.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అక్షర కలం, ఆమనగల్లు :**



అమనగల్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ,జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి,కార్యదర్శి గుద్దేటి మహేష్,మహిళ సంఘం అధ్యక్షురాలు అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను,భీమనపల్లి దుర్గయ్య,ఎంగలి యాదగిరి, మసున గిరి,గాజుల శ్రీను,మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్,ఎంగలి శ్రీధర్,రచ్చ శ్రీరాములు,గుర్రం భద్రయ్య,గుద్దేటి నిరంజన్,చిలివేరి వాసు,వనం యాదయ్య,కోట రాఘవేందర్,అప్పం శివ,చెరుకు యాదయ్య,గుద్దేటి శివ , మహిళలు , భక్తులు,పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కు 'జీ టీవీ అచీవ్‌మెంట్ - 2025 అవార్డు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:సెప్టెంబర్ 24:**

ఖమ్మం పౌరసమితి, మహాత్మా గాంధీ ఫౌండేషన్ ల చైర్మన్, న్యాయవాది, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పులిపాటి ప్రసాద్ ప్రతిష్టాత్మక 'జీ టీవీ అచీవ్‌మెంట్ అవార్డు%-%2025'ను ఘనంగా అందుకోనున్నారు. ఈ కార్యక్రమం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జరగనున్నది. పద్మ విభూషణ్ నాగేశ్వర్ రెడ్డి, పద్మశ్రీ మందా కృష్ణ, పలు నంది అవార్డుల గ్రహీత తనికెళ్ల భరణి వంటి ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన బోతున్నారు. ఈ సందర్భంగా డా. పులిపాటి ప్రసాద్ సేవా కృషిని ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కడవెండి శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వర రావు, గోళ్ళ రాధాకృష్ణ, షేక్ ఖాసిం, సతీష్ చౌదరి, గుమ్మడివెల్లి శ్రీనివాస్, వరప్రసాద్, మృత్యుంజయ గుప్తా, వజీనేపల్లి శ్రీనివాస్, సిద్ధంశెట్టి శ్రీకాంత్, పద్మజా రెడ్డి, శ్రీకళా రెడ్డి, రాజారెడ్డి, రాజేష్, ప్రతాప్, నీరజ, రామకృష్ణ, కొదుమూరి జగన్నాథం, కొదుమూరి భద్రయ్య, వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, రాజారావు, కొల్లూరు కృష్ణమూర్తి, బూర్లె లక్ష్మీనారాయణ, బూర్లె వెంకటేశ్వర్లు, పాల్వంచ రామారావు, కొత్తూరు రమేష్ తదితరులు వున్నారు.





# కల్వకుర్తికి ధీటుగా ఆమనగల్లు అభివృద్ధి

**అక్షర కలం, ఆమనగల్లు :**

కల్వకుర్తి మున్సిపాలిటీకి దీటుగా ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఆమనగల్లు లో ఓ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమనగల్లు మున్సిపాలిటీలో 32 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని నేడు మరో 10 కోట్లతో మున్సిపాలిటీలో చేసే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఉంటాయని ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి హాజరుకానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నలభై రెండు కోట్ల అభివృద్ధి పనులతో పాటు మరిన్ని అభివృద్ధి పనుల కోసం 15 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఆమనగల్లును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలిపారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలకు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

**ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో ప్రతిపక్షాల కుట్ర.**

ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ గత ప్రభుత్వం బీఆర్ఎస్, బిజెపి హయంలోనే బీజం పడిందని రైతులు గ్రహించాలన్నారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు అండగా ఉండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మునిసిపాలిటీ కమిషనర్ శంకర్, నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్, బిచ్చ నాయక్, కృష్ణా నాయక్, శ్రీశైలం బాబా, విజయ్, శ్రీనివాసులు,నాసర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలి**

**అన్ని జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి**

**మునగాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించినుపలు జర్నలిస్టు సంఘాల నాయకులు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తాం**

**టీఎస్ జెఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**




**మునగాల, సెప్టెంబర్ 24 (అక్షర కలం):**

రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు యూనియన్లకు అతీతంగా మండల కేంద్రంలో జాతీయ రహదారి పైన నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భ గా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు. అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం చెప్పండి సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇంతే కాకుండా ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో..లింగంపల్లి నాగబాబు (ప్రజా దర్బార్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు (నవతెలంగాణ) అలుగుబెల్లి వెంకటరెడ్డి,ఎస్. ఉపేందర్ (ఆంధ్రజ్యోతి) గోపి (మెట్రో) గుంటి శ్రీనివాస్ (ప్రజాపక్షం) దుస్స చంద్రశేఖర్ (నిజం చెబుతాం) బంగారు శ్రీను (సూర్య) ఇంకా పలు దినపత్రికలో కొనసాగుతున్న జర్నలిస్టులు పాతకోట్ల నాగరాజు,శ్రీనివాస్ గౌడ్, నాగులు మీరా,ఖాదర్, పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

## జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

**నల్లగొండ సెప్టెంబర్ 24 (అక్షర కలం ):**

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు3 ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.






Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955